TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 251 | శనివారం మే 17 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

# ఫ్యూచర్‌సిటీలో విద్యుత్ లైన్లు

## అన్నీ భూగర్భంలోనే



» వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగే అవకాశం.

» 2025-26లో డిమాండ్: 18,138 మెగావాట్లు

» 2034-35 నాటికి డిమాండ్: 31,808 మెగావాట్లు

» హైదరాబాద్‌ను డేటా సెంటర్ల హబ్‌గా అభివృద్ధి చేయాలన్న లక్ష్యం

» గ్రేటర్‌లో ప్రయోగాత్మకంగా స్మార్ట్‌పోల్స్ ఏర్పాటు

» ఓఆర్‌ఆర్ ప్రాంతంలో సోలార్ విద్యుత్ ప్రణాళికలు సిద్ధం చేయాలన్న దిశానిర్దేశం

హైదరాబాద్:
వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, సబ్‌స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. విద్యుత్‌శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. "భవిష్యత్‌లో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారబోతోంది. విద్యుత్ లైన్ల ఆధునికీకరణపై దృష్టి సారించాలి. ఫ్యూచర్‌సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలి. అక్కడ విద్యుత్ టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపించకూడదు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలి. ఓఆర్‌ఆర్‌లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలి"అని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. 2025-26లో విద్యుత్ డిమాండ్ 18,138 మెగావాట్లకు పెరుగుతుందని, 2034-35 నాటికి విద్యుత్ డిమాండ్ 31,808 మెగావాట్లకు చేరుతుందని అధికారులు వివరించారు.

## కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ పూర్తి.. త్వరలో నివేదిక?



హైదరాబాద్:
కాళేశ్వరం ఆనకట్టల సంబంధిత అంశాలపై విచారణ చేస్తున్న కమిషన్ విచారణ ప్రక్రియను పూర్తి చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గతేడాది నుంచి విచారణ చేస్తోంది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై కమిషన్ విచారణ జరిపింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను విచారించింది. వారి నుంచి అఫిడవిట్లు తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.కాగ్, విజిలెన్స్, ఎన్డీఎస్‌ఏ నివేదికలను కూడా కమిషన్ పరిశీలించింది. అన్ని అంశాలను కమిషన్ పరిగణనలోకి తీసుకొంది. రాష్ట్ర ప్రభుత్వానికి అందించాల్సిన నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ ఇప్పటికే సిద్ధం చేస్తున్నారు.

2లో..



## 'కొండా సురేఖకు నా అభినందనలు': కేటీఆర్

హైదరాబాద్:
మంత్రి కొండా సురేఖకు మాజీ మంత్రి కేటీఆర్ అభినందనలు తెలిపారు. మంత్రులు కమిషన్లు తీసుకోకుండా ఏ పనిచేయరంటూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ ట్వీట్ చేశారు.

## హైదరాబాద్‌లో నకిలీ భూపత్రాలు సృష్టించి విక్రయిస్తున్న ముఠా అరెస్ట్



హైదరాబాద్:
నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తూ అక్రమ దందాకు పాల్పడుతున్న ముఠాను హైదరాబాద్ ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఆరుగురిని అరెస్టు చేయగా.. మరో ఏడుగురు పరారీలో ఉన్నారని తెలిపారు. భానుప్రకాశ్, సాగరిక దంపతులు సరూర్‌నగర్ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సాత్విక్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో నోటరీ షాపు నిర్వహిస్తున్నారు. అధిక డబ్బుల కోసం ఆశపడి నకిలీ బర్త్, ఇన్‌కమ్, క్యాస్ట్ సహా భూమి క్రయవిక్రయాలకు సంబంధించిన ఫేక్ డాక్యుమెంట్లు, ఫోర్జరీ పత్రాలు సృష్టించే వారని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. ఇందుకోసం నిందితులు కొందరు వ్యక్తులతో చేతులు కలిపి ఓ వ్యవస్థనే ఏర్పాటు చేశారని వెల్లడించారు. గత తొమ్మిదేళ్లుగా ఈ దందా సాగుతున్నట్లు గుర్తించామన్న సీపీ.. ఒక్కో నకిలీ డాక్యుమెంట్‌ను రూ.5వేల నుంచి రూ.20వేల వరకు విక్రయిస్తున్నారని వివరించారు.




2లో

## సరస్వతి పుష్కరాల్లో పుణ్యస్నానమాచరించిన డిప్యూటీ CM భట్టి దంపతులు

జయశంకర్ భూపాలపల్లి:
కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు శుక్రవారం (మే 16) సరస్వతి పుష్కరాలల్లో పుణ్యస్నానం చేశారు. పుష్కరాలకు వెళ్లిన భట్టి దంపతులకు వేద పండితులు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం త్రివేణి సంఘమంలో భట్టి దంపతులు పుణ్యస్నానం ఆచరించారు. తర్వాత సరస్వతి మాత నదికి ప్రత్యేక పూజలు చేసి పట్టు చీరతో సారె అప్పజేప్పారు. భట్టి సరస్వతి నది హారతి కార్యక్రమంలో పాల్గొని వీక్షించారు. భట్టి పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు.

## 'సురేఖ వ్యాఖ్యల ఎఫెక్ట్.. రేవంత్ కమీషన్ల సంగతేంటి?'



హైదరాబాద్:
తెలంగాణలో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. మంత్రులు కమీషన్లు తీసుకోకుండా సంతకాలు చేయరు అని మాట్లాడటం ఆసక్తికరంగా మారింది. దీంతో, ఆమె వ్యాఖ్యలపై తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ.. ఏయే మంత్రి ఎంత కమీషన్లు తీసుకున్నారో దర్యాప్తు చేపట్టాలని రేవంత్ సర్కార్‌ను డిమాండ్ చేశారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. కొండా సురేఖ మంత్రులు కమిషన్లు తీసుకోవడం కామన్ అనడం బాధాకరం. అంటే రాష్ట్రంలో మంత్రులు కమీషన్లు తీసుకుంటున్నారని ఒప్పుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డిని ఇదే డిమాండ్ చేస్తున్నాం. ఏయే శాఖ మంత్రి ఎంత తీసుకున్నారో దర్యాప్తునకు ఆదేశించాలి. మంత్రులు తీసుకున్న కమీషన్లు బయట పెట్టాలి అని వ్యాఖ్యలు చేశారు.

2లో..

## రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు.. ప్రతి గింజ కొంటాం: మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్:
రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దని.. ప్రతి గింజ ప్రభుత్వమే కొంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం (మే 16) ధాన్యం కొనుగోళ్లపై సీఎస్, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రాష్ట్రవ్యాప్తంగా సన్న, దొడ్డు వడ్లు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పారు.అధిక తూకం లేకుండా, ధాన్యం తరలింపుకు రవాణా ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పేమెంట్ ఆలస్యం లేకుండా వెంటవెంటనే రైతుల అకౌంట్లో పడేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులకు ఇబ్బంది కలిగితే సంబంధిత టోల్ ఫ్రీ నెంబర్?కి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సీజన్లో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామన్నారు. పంటలు ఎండిపోకుండా విద్యుత్, నీటి సరఫరా చేశామని.. మాది రైతుల ప్రభుత్వమని పేర్కొన్నారు.

## మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్:
మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. డబ్బులు తీసుకోకుండా మంత్రులు ఏ పనిచేయరూ అంటూ ఆమె చేసిన బహిరంగ వ్యాఖ్యలు వివాదంగా మారాయి. వరంగల్‌లోని కృష్ణ కాలనీ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో రూ.5 కోట్ల సీఎస్‌ఆర్ నిధులతో అరబిందో ఫార్మా ఫౌండేషన్ నిర్మించిన నూతన భవనం శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.'నా దగ్గరకు కొన్ని కంపెనీల ఫైల్స్ వస్తుంటాయి. మామూలుగా మంత్రులు డబ్బులు తీసుకుని ఫైల్స్ క్లియర్ చేస్తుంటారు. నేను అలా చేయను.. సమాజ సేవే చేయమంటాను. నాకు నయా పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పా. స్కూల్ డెవలప్‌మెంట్ చేయమని కోరా' అని వ్యాఖ్యానించారు. అయితే, మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీశాయి.

2లో..

# సంపాదకీయం

## 'సుప్రీం'కు న్యాయ మీమాంస



శాసనసభలు ఆమోదించి పంపే బిల్లులపై రాష్ట్రపతి లేదా గవర్నర్లు నిర్దిష్ట కాలవ్యవధిలో నిర్ణ యాన్ని ప్రకటించాలనీ, లేనట్టయితే వాటిని ఆమోదించినట్టుగా భావించవచ్చని గత నెలలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మరోసారి కోర్టు మెట్లెక్కింది. ఈ తీర్పుపై కేంద్రప్రభుత్వం తాజాగా రాష్ట్రపతి ద్వారా సుప్రీం కోర్టు అభిప్రాయాన్ని కోరింది. నిజానికి, ఆ తీర్పు ఇటీవల రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. సాక్షాత్తూ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్ దానిపై విరుచుకు పడ్డారు. 'ఈమధ్య ఒక తీర్పు ఏకంగా రాష్ట్రపతికే ఆదేశాలు జారీచేసింది. జడ్జీలే సూపర్ పార్లమెంటుగా వ్యవహరిస్తు న్నారు. ప్రజాస్వామ్య శక్తులే లక్ష్యంగా దాడి జరుగుతోంది' అంటూ విమర్శించారు. కీలకాంశాలపై రాజ్యాంగ న్యాయస్థానాలు వెలువరించే అసాధారణ తీర్పులు ఒక్కోసారి అసాధారణ పరిణా మాలకు దారి తీస్తాయి.తమ శాసనసభ ఆమోదించి పంపిన బిల్లుల్ని గవర్నర్ ఆర్.ఎన్. రవి ఎటూ తేల్చకుండా దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచుతున్నారని ఆరోపిస్తూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన వ్యాజ్యంలో జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ఇద్దరు న్యాయ మూర్తుల ధర్మాసనం ఈ సంచలన తీర్పు వెలువరించింది. అసెంబ్లీలు ఆమోదించి పంపిన బిల్లులు నెలల తరబడి, ఏళ్ల తరబడి గవర్నర్ల వద్ద పెండింగ్‌లో వుండిపోవటం తమిళనాడు సమస్య మాత్రమే కాదు... విపక్షాల ఏలుబడిలో వున్న కొన్ని ఇతర ప్రభుత్వాల పరిస్థితి సైతం ఇలాగేవుంది. భిన్న సందర్భాల్లో సుప్రీంకోర్టు పలు ఆదేశాలు జారీ చేస్తూనే వచ్చింది.విస్తృత ప్రజా ప్రయోజనాలు ఇమిడివున్న అంశాల్లో వివరణ కోరడానికీ లేదా సందేహ నివృత్తికీ, రాష్ట్రాలమధ్య తలెత్తే వివాదాల్లో అభిప్రాయం కోరడానికీ 'ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్' రూపంలో కేంద్రప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానం ముందు వ్యాజ్యం దాఖలు చేస్తుంది. రాజ్యాంగంలోని 143(1) అధికరణ కింద వున్న ఈ అధికారాన్ని అరుదైన సందర్భాల్లో మాత్రమే కేంద్రం వినియోగించుకుంటుంది. ఈ తీర్పుద్వారా సుప్రీంకోర్టు తన అధికార పరిధిని దాటిందన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఈ నివేదనలో 14 ప్రశ్నలు లేవనెత్తారు.రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులు తమ పరిశీలన కొచ్చినప్పుడు రాష్ట్రపతి లేదా గవర్నర్లు ఏం చేయాలో రాజ్యాంగంలోని 200, 201 అధికరణలు నిర్దేశిస్తున్నాయి. వాటిననుసరించి బిల్లుల్ని ఆమోదించే లేదా తోసిపుచ్చే అధికారం వుంటుంది. 200 అధికరణ ప్రకారం బిల్లు గవర్నర్ పరిశీలనకొచ్చినప్పుడు 'సాధ్యమైనంత త్వరగా' దానిపై అభిప్రా యాన్ని ప్రకటించాలంటున్నది. దాన్ని నిరాకరించాక తిరిగి అదే రూపంలో రెండోసారి బిల్లు వచ్చిన ప్పుడు గవర్నర్ తన ఆమోదాన్ని పెండింగ్‌లో వుంచరాదని చెబుతోంది. రెండోసారి వచ్చిన బిల్లును గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపినపక్షంలో ఏం చేయాలో 201 అధికరణ సూచిస్తోంది. ఆమో దానికి లేదా తిరస్కారానికీ అందులో నిర్దిష్టమైన వ్యవధిని సూచించటం లేదన్నది 'ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్' ప్రస్తావిస్తోంది. అలాంటప్పుడు గవర్నర్లయినా, రాష్ట్రపతైనా మూణ్ణెల్లలోగా బిల్లులపై తమ నిర్ణయం ప్రకటించాలని, లేనట్టయితే వాటిని ఆమోదించినట్టే భావించాలని సుప్రీంకోర్టు ధర్మాసనం ఏ ప్రాతిపదికన నిర్ణయిస్తుందని ప్రశ్నిస్తోంది. పైగా ఇలాంటి ఆదేశాలు రాజ్యాంగ ధర్మాసనం ఇవ్వాలి తప్ప ఇద్దరు సభ్యుల ధర్మాసనం ఇవ్వొచ్చునా అనే సందేహాన్నీ వ్యక్తం చేసింది.మన రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగాన్ని ఒక దార్శనిక పత్రంగా రూపొందించారు తప్ప మనల్ని మనం ఎలా పరిపాలించుకోవాలో... దేన్ని ఏవిధంగా ఆచరించాలో సూచించే నిబంధనల పత్రంగా తయారుచేయలేదు. కనుకనే ఆచరణలో ఎదురయ్యే సమస్యల్ని దృష్టిలో వుంచుకుని దానికి భాష్యం చెప్పుకోవటం, సవరించుకోవటం తప్పటం లేదు. మన కార్యనిర్వాహక వ్యవస్థ ఈ 75 ఏళ్ల ప్రస్థానంలో రాజ్యాంగానికి వందకుపైగా సవరణలు తీసుకురావాల్సి వచ్చిందంటేనే ఆసంగతి తెలుస్తోంది. ఇక సర్వోన్నత న్యాయస్థానం భిన్న సందర్భాల్లో వెలువరించిన తీర్పుల ద్వారా వివిధ అధికరణల విస్తృతిని పెంచింది. వీటన్నిటికీ రాజ్యాంగస్ఫూర్తే గీటురాయి.మన దేశంలో పటి ష్ఠమైన సహకార సమాఖ్య వ్యవస్థ ఉండాలని రాజ్యాంగం ఆశించింది. కేంద్ర ప్రతినిధులుగా రాష్ట్రాల్లో గవర్నర్లు ఏం చేయాలో, రాష్ట్రపతి ఎలా వ్యవహరించాలో రాజ్యాంగంలోని అధికరణలు చెబుతున్నాయి. తమ ఆచరణ దేశంలో సహకార సమాఖ్య వ్యవస్థ పరిఢవిల్లాలని చెప్పే రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉంటున్నదో లేదో పరిశీలించుకోవాల్సిన అవసరం గవర్నర్లకుంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయ్యే ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా ఒక చర్యకు ఉపక్రమించినప్పుడు దాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవటం ఏ రకంగా సబబవుతుంది?ఇందువల్ల కేవలం ఒక రాజకీయపక్షం ఆధ్వర్యంలోని ప్రభుత్వాన్ని పనిచేయకుండా నిరోధించటం మాత్రమే కాదు... ప్రజలిచ్చిన రాజకీయ అధికారాన్ని గుర్తించ నిరాకరించటం కూడా! ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా రాజ్యాంగ పరిధిని దాటి, మందబలంతో దేశ భద్రతకు ముప్పు కలిగించే నిర్ణయాలు తీసుకుంటే వాటిని ఆపడాన్ని ఎవరూ ప్రశ్నించరు.కానీ ప్రజాహితం, వారి సంక్షేమం, భద్రత కోరి చేసే బిల్లుల్ని కూడా పెండింగ్‌లో వుంచటం ఏం సబబు? గవర్నర్లు తమవద్దకొచ్చే బిల్లుల్ని అకార ణంగా పెండింగ్‌లో వుంచటం సారాంశంలో రాజకీయ సమస్య. కనీసం దీన్ని గవర్నర్లవరకూ పరి మితం చేసి రాష్ట్రపతి ప్రమేయాన్ని నివారించి వుంటే బాగుండేది. కానీ రాష్ట్రపతి దగ్గర సైతం బిల్లులు పెండింగ్‌లో పడటం వల్ల సమస్య మరింత జటిలమైంది. తాజా నివేదనను పరిశీలించబోయే రాజ్యాంగ ధర్మాసనం ఈ విషయంలో ఏం చెబుతుందో వేచిచూడాలి.

## 'సురేఖ వ్యాఖ్యల ఎఫెక్ట్.. రేవంత్ కమీషన్ల సంగతేంటి?'

మొదటిపేజీ తరువాయి

**రాజకీయాలకు అతీతంగా తిరంగా యాత్ర..**

ఇదే సమయంలో తిరంగా యాత్రపై మాట్లాడుతూ.. పహల్గాం ఘటనలో 26 మందిని ఉగ్రమూకలు హతమార్చారు. మానవత్వం లేకుండా పిల్లల ముందు తండ్రిని, భార్య ముందు భర్తను పేర్లు అడిగి హతమార్చారు. మానవ సమాజానికే సవాల్ గా మారిన ఈ ఘటనను కేంద్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. పాకిస్తాన్‌లో 9 ఉగ్రవాద స్థావరాలను పేల్చివేశాం. ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేయడం జరిగింది. ఉగ్రవాద చర్యలతో మనదేశం బలవుతూనే ఉంది. జమ్ముకశ్మీర్‌లోనే 46 వేల మందిని ఉగ్రమూకలు బలితీసుకున్నాయి. మన సైనికులు నూతన చరిత్రను ప్రారంభించారు.

గతంలో ఉగ్రమూకలు దాడి చేసినప్పుడు.. మరణించినవారి ఫోటో దగ్గర గులాబీ పువ్వు పెట్టడం వరకే పరిమితం అయ్యే వాళ్ళం. 2009లో 40 మందిని ఊచకోత కోశారు. భారత్‌పై దాడి చేస్తే ప్రతీకారం ఎలా ఉంటుందో చూపించాం. ఉగ్రవాదుల శిక్షణ కార్యక్రమాలు, ఉగ్రవాదుల నివాసాలను ధ్వంసం చేశాం. కరడుకట్టిన ఉగ్రవాదులను అంతం చేశాం. పాకిస్తాన్ పిల్ల చేష్టలతో దాడికి ఒడిగట్టింది.. భారత సైన్యం తిప్పికొట్టింది. ఆపరేషన్ సిందూర్ ఆగలేదు.. ఇంకా కొనసాగుతోంది. రక్షణ రంగంలో ప్రతి సైనికుడు రాణించారు. S-400, బ్రహ్మోస్త్రం పనితీరు దేశ ప్రజలు గమనించారు. భారత ఆర్మీకి అన్ని రకాలుగా సమకూర్చడం జరిగింది.

ఆర్మీకి అవసరమైన వాటిలో 35 శాతం మనమే సమకూర్చుకున్నాం. మిథానీ, DRDAలో వసతులు మెరుగు పరుస్తున్నాం. ఆర్డినెన్సు ఫ్యాక్టరీలను మరింత సంసిద్ధం చేసుకున్నాం. పాకిస్తాన్‌ను ప్రపంచం ముందు దోషిగా నిలబెడతాం. భారత సైనికులు అనుసరించిన స్ట్రాటజీని ప్రపంచం మొత్తం చూసింది. రాజకీయాలకు అతీతంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాం. అన్ని రాజకీయ పార్టీలను, ఎమ్మెల్యేలను, ఎంపీలను ఆహ్వానిస్తున్నాం' అని చెప్పుకొచ్చారు.

## 'కొండా సురేఖకు నా అభినందనలు': కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

ఆ ట్వీట్‌లో 'కనీసం ఇప్పటికైనా కొన్ని నిజాలు బయట పెట్టినందుకు మంత్రి కొండా సురేఖకు నా హృదయపూర్వక అభినందనలు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 'కమీషన్ సర్కార్'గా మారిపోయింది. ఇది రహస్యమే కాదు. ఓపెన్ సీక్రెట్.

అంతేకాదు, ఈ ప్రభుత్వంలో ఫైల్స్‌పై సంతకం చేసేందుకు మంత్రులు, వారి సహచర మంత్రులు 30శాతం కమిషన్ తీసుకుంటున్నారు. ఇదే కమిషన్ల వ్యవహారంలో సచివాలయంలో పలువురు కాంట్రాక్టర్లు ధర్నా చేసిన విషయం గుర్తుందా? అని ప్రశ్నించారు. ఆ ఘటనే ఈ ప్రభుత్వంలో మంత్రుల కమిషన్ల భాగోతాన్ని బహిర్గతం చేసింది.

ఈ సందర్భంగా కొండా సురేఖని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. కమిషన్లు తీసుకుంటున్న మంత్రుల వివరాల్ని బయటపెట్టాలి. ప్రజల ముందు బహిర్ఘతం చేయాలని అన్నారు. ఇదే అంశంపై రాహుల్ గాంధీ,రేవంత్‌రెడ్డిలు వారి సొంత కేబినెట్ మంత్రి చేసిన ఆరోపణలపై మీరు దర్యాప్తుకు ఆదేశించగలరా?'అని కేటీఆర్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ పూర్తి.. త్వరలో నివేదిక?

మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ను కూడా విచారణకు పిలవాలని కమిషన్ మొదట భావించింది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో వారిని విచారణకు పిలవాల్సిన అవసరం లేదన్న అభిప్రాయానికి కమిషన్ వచ్చినట్టు సమాచారం. నివేదికకు తుది మెరుగులు దిద్ది ఈనెల మూడో వారంలో రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించనుంది.

## మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

**నేను చేసిన వ్యాఖ్యల్ని వక్రీకరిస్తూ..**

అయితే, తాను చేసిన వ్యాఖ్యలపై వివాదం కావడంతో మంత్రి కొండా సురేఖ స్పందించారు. 'నేను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నాను. నేను వరంగల్‌లో చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యం. ప్రతి ఫైలుకు డబ్బులు తీసుకున్నారో లేదో గత ప్రభుత్వంలోని మంత్రులకు తెలుసు. నా వ్యాఖ్యలను కొందరు వక్రీకరిస్తున్నారు. నేను మాట్లాడిన దాంట్లో ముందు వెనక కట్ చేసి చిన్న క్లిప్‌లను కావాలని ట్రోల్ చేస్తున్నారు. మా కేబినెట్ మంత్రుల మధ్య గొడవలు పెట్టాలని కొందరు కుట్ర చేస్తున్నారు. పని చేస్తున్న మంత్రులపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోం. గవర్నమెంట్ స్కూల్లో చదువుకొని ఒక్కో మెట్టు ఎక్కి మంత్రినయ్యాను నాపై తప్పుడు ప్రచారాలు చేసే ఏ ఒక్కరిని వదిలిపెట్టను. గత ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ నేతలు చర్చకు సిద్ధమా? ఎక్కడికి వస్తారో రండి' అంటూ సవాల్ విసిరారు.

## దివ్యాంగులకు కేంద్ర గుర్తింపు కార్డులు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశం

దివ్యాంగులకు గుర్తింపు కార్డులు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అందులో భాగంగా రాష్ట్రంలో దివ్యాంగులకు గుర్తింపు కార్డుల జారీకి అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమంపై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సదరం సర్టిఫికెట్లు, వయోవృద్ధుల హెల్త్ స్కీమ్ పై చర్చించారు. గ్రామ సచివాలయాలు, మీసేవ కేంద్రాలతో పాటు- మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సదరం స్లాట్ బుకింగ్‌కి చర్యలు చేపట్టాలన్నారు. ఇక, స్లాట్ బుకింగ్ చేసుకున్న రోజు నుంచి నెల రోజుల లోపు సదరం సర్టిఫికెట్లు- ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. సుదూర ప్రాంతాలు, గిరిజన తండాల నుంచి వచ్చే దివ్యాంగులకు ఇబ్బందులు లేకుండా సదరం క్యాంపులు నిర్వహించాలని.. దివ్యాంగులకు గుర్తింపు కార్డులు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.. ఈ గుర్తింపు కార్డులో అంగవైకల్య శాతం, దివ్యాంగుల వివరాలు ఉంటాయి. గుర్తింపు కార్డులు తయారీ, జారీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.. 70 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ ఃఓఆ్ వందన స్కీమ్ ద్వారా రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తామని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

## సరస్వతి పుష్కరాల్లో పుణ్యస్నానమాచరించిన డిప్యూటీ CM భట్టి దంపతులు

మొదటిపేజీ తరువాయి

కాగా, గురువారం (మే 15) నుంచి సరస్వతి పుష్కరాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమం వద్ద పవిత్ర సరస్వతి పుష్కర మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఎంకు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సరస్వతి నదిలో మంత్రులతో కలిసి రేవంత్ రెడ్డి పుణ్యస్నానమాచరించారు. తర్వాత ఏకశిలా విగ్రహాన్ని ఆవిష్కరించి.. సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారు.

కాగా, ఈ నెల 15 నుంచి 26 వ తేదీ వరకు 12 రోజులపాటు సరస్వతీనది పుష్కరాలు వైభవంగ జరుగనున్నాయి . ఈ సమయంలో సరస్వతి నదితీరంలో పితృదేవతలకు పిండ ప్రదానం చేస్తారు. ఏ నదిలో పుష్కరాలు జరుగుతున్నాయో ఆ నదిలో పవిత్ర స్నానాలు ఆచరిస్తే పాపాల నుంచి విముక్తి కలుగుతుందని పండితులు చెబుతున్నారు. ప్రస్తుతం సరస్వతి నది పుష్కరాలకు సిద్దమవుతుంది.

తెలంగాణలోని కాళేశ్వరంలో సరస్వతినదిలో పవిత్ర స్నానాలు చేసేందుకు లక్షలాది మంది భక్తులు సిద్దమవుతున్నారు. ఈ పుష్కరాలు కాళేశ్వరం ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను పెంచుతుంది. టెంపుల్ టూరిజంపై తెలంగాణ ప్రభుత్వం చూపిస్తున్న ఆసక్తిని కూడా ప్రతిబింబించే అవకాశం ఉంది. భక్తులు ఎలాంటి ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.

### సరస్వతి నది పుష్కరాలు జరిగే ప్రదేశాలు

తెలంగాణా రాష్ట్రంలోని కాళేశ్వరంలోని త్రివేణీ సంగమంలోను సరస్వతీ నదీ పుష్కరాలు జరుగుతాయి. సరస్వతీ నది ఉత్తరాఖండ్ రాష్ట్రం బద్రీనాథ్ దగ్గరలోని "మన" అనే గ్రామంలో పుట్టింది. అయితే ఈ నది అంతర్వాహిని. అందువల్ల సరస్వతి నదీ పుష్కరాలు "మన" లో జరుగుతాయి. తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారు. నదిలో సమృద్ధిగా నీళ్లు ఉండి, పుష్కరాలు విజయవంతంగా జరిగేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది.

## గులాబీలతో ఆహ్వానిస్తున్న ఆర్టీసీ సిబ్బంది

ప్రజారవాణాను ప్రోత్సహించేందుకు టీజీఎస్ఆర్టీసీ వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ప్రయాణికులను ఆకట్టుకోవడంతో పాటు, వారిని మర్యాదగా పలకరిస్తూ...గులాబీ పూలు ఇస్తూ ఆహ్వానిస్తున్నారు. అంతేగాకుండా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రైవేటు వాహనాల్లో వెళుతూ ప్రమాదాల బారిన పడొద్దన్న కండక్టర్లు.. సురక్షితమైన, సౌకర్యవంతమైన ఆర్టీసీ బస్సుల్లో గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరుతున్నారు. ఈ మేరకు హైదరాబాద్ వనస్థలిపురంలో బస్సెక్కిన ప్రయాణికులకు కండక్టర్లు గులాబీ పూలు అందించారు. కండక్టర్ల అభ్యర్థనపై కొంత మంది హర్షం, మరికొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు

## ముగిసిన కాళేశ్వరం కమిషన్ విచారణ

### ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు కసరత్తు

కాళేశ్వరంపై విచారణ చేస్తున్న కమిషన్ తన విచారణ పక్రియను పూర్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి అందించాల్సిన నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ ఇప్పటికే సిద్ధం చేస్తున్నారు. నివేదికకు తుది మెరుగులు దిద్ది ఈనెల మూడో వారంలో రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించనుంది.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గతేడాది నుంచి విచారణ చేస్తోంది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై కమిషన్ విచారణ జరిపింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను విచారించింది. వారి నుంచి అఫిడవిట్లు- తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. కాగ్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికలను కూడా కమిషన్ పరిశీలించింది. అన్ని అంశాలను కమిషన్ పరిగణనలోకి తీసుకొంది. గత ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ను కూడా విచారణకు పిలవాలని కమిషన్ మొదట భావించింది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో వారిని విచారణకు పిలవాల్సిన అవసరం లేదన్న అభిప్రాయానికి కమిషన్ వచ్చినట్టు- సమాచారం.

## అస్సాం సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం

### సింగర్ గాయత్రి హజారికా కన్నుమూత

అస్సాం సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ అస్సామీ సింగర్ గాయత్రి హజారికా (44) కన్నుమూశారు. గత కొంత కాలంగా పెద్దప్రేగు క్యాన్సర్‌తో బాధపడుతోన్న ఆమె గువహతిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్రవారం తుదిశ్వాస విడిచారు. సరా పాటే పాటే ఫాగున్ నామే పాట ద్వారా సింగర్‌గా మంచి గుర్తింపు పొందిన గాయత్రి 44 ఏళ్ల వయస్సులోనే మరణించడంతో అస్సామీ సంగీత పరిశ్రమ తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. తుమి కున్ బిరోహి అనన్య, జంక్ నాసిల్ బోనోట్, క్సుజీ జోపోన్ వంటి అద్భుతమైన పాటలతో ద్వారా గాయత్రి ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారు. గాయత్రి మరణవార్త తెలుసుకుని పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, ఆమె అభిమానులు సంతాపం వ్యక్తం చేశారు. సింగర్ గాయత్రి హజారికా మరణం పట్ల అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గాయత్రి అద్భుతమైన స్వరం, అస్సామీ సంగీతానికి ఆమె చేసిన శాశ్వత కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతుందని కొనియాడారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ గాయత్రి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అసోం గణ పరిషత్ అధ్యక్షుడు అతుల్ బోరా కూడా ఎక్స్ వేదికగా గాయత్రి హజారికా మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆమె ఆత్మీయ స్వరం అస్సామీ సంగీతాన్ని సుసంపన్నం చేసిందని.. లెక్కలేనన్ని హృదయాలను తాకిందని పేర్కొన్నారు. ఆమె చిన్న వయస్సులో మృతి చెందటం చాలా బాధాకరమన్నారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రజలందరి భాగస్వామ్యంతోని డెంగ్యూ నియంత్రణ

**- జిల్లా ఉప వైద్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 16 :**

నిజామాబాద్ నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవంను శుక్రవారం స్థానిక సీతారాం నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో జిల్లా మలేరియా అధికారి, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతారాం నగర్ కాలనీ వీదుల్లో దోమల నివారణ పై మనందరి పంతం డెంగీ అంతం, చిన్న ప్రాణులు పెద్ద ప్రమాదం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి, నీటి నిల్వలను తొలగించండి, దోమతెరలను వాడండి, దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోండి, అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. తిరిగి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని అక్కడ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం నినాదంగా పరిసరాలను పరిశీలించండి, శుభ్రపరచండి, మూతలు పెట్టడం ద్వారా డెంగిని నివారించుదాం అని ఇవ్వడం జరిగిందన్నారు. దానికోసం క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి ప్రతిరోజు వెళ్లిన సందర్భంలో ఆశాలు, ఏఎన్ఎంలు ప్రతి ఇంటి వద్ద పరిసరాలను పరిశీలిస్తూ పరిసరాలను పరిశుభ్రపరుచుకోనే విధంగాఅవగాహన కలిగిస్తూ నీటి



నిల్వలను తొలగిస్తూ మూతలు పెట్టడం లాంటి అలవాట్లను ప్రతి గృహంలో అవగాహన కలిగించాలన్నారు. డెంగ్యూ వ్యాధి ఈడీస్ ఇజిప్సీ అనే దోమ కుట్టడం వలన వస్తుందని దీనిని టైగర్ దోమ అని కూడా అంటారని ఇది పగటిపూట కుడుతుందని అన్నారు. మూడు దోమల ద్వారా ఐదు రకాల వ్యాధులు వ్యాపిస్తాయన్నారు వీటిలోడెంగీ అత్యంతప్రమాదకరమైందని డెంగీ లక్షణాలు ఉన్నట్లయితే మీ దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తగిన వైద్య పరీక్షలు చేసుకుని చికిత్స పొందాలని తెలియజేశారు. డెంగ్యూ వ్యాధిని ఎలీషా పరీక్ష ద్వారా నిర్ధారణ చేయవచ్చు అన్నారు. డెంగ్యూ వ్యాధి చికిత్స పట్ల ప్రజల్లో మూఢనమ్మకాలు ఉన్నాయని వాటిని తొలగించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్త పడాల న్నారు. ప్రతి ఇంటి వద్ద పరిసరాలను పరిశీలిస్తూ, నీటి నిల్వలను తొలగిస్తూ, ప్లాస్టిక్ ని నివారిస్తూ, అనవసరమైన ఖాళీ డబ్బాలు,ప్లాస్టిక్ కవర్లు,పాత టైర్ లలో,కొబ్బరిచిప్పలు, గ్లాసులు ఏవి



కూడా ఇంటి వద్ద పరిసరాల్లో ఉండకుండా ప్రతి శు క్రవారం ఫ్రైడే డ్రైడేనీ విధిగా పాటించాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి పట్టణంలో వివిధ శాఖల సమన్వయంతో అందరినీ భాగస్వామ్యం చేస్తూ ప్రజలందరినీ దోమల నివారణలో భాగస్వామ్యం చేసేలా అవగాహన కలిగించాలన్నారు. దోమల నివారణ, కీటక జనిత వ్యాధుల నివారణ వైద్యశాఖ ఒకరే కాకుండా ప్రజలందరూ భాగస్వాములైనప్పుడే కీటక జనిత వ్యాధులను డెంగీ లాంటి వ్యాధిని నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ నవ్య, మాలపల్లి పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సహిస్తాహిర్దోష్, ఏ ఎం ఓ సలీం, జిల్లా ఆరోగ్య విద్య బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ అధికారి గోవర్ధన్, హెచ్ ఇ ఓ లు నటరాజ్, రవిచందర్, పర్యవేక్షణ అధికారులు సుశీల శ్యామల, ఆరోగ్య కార్యకర్తలు మధుసూదన్, స్వామి, శశిరేఖ, సుశీల,కవిత, సంగీత, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# ఇప్పటివరకు 7.92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి


**- మరో 40 వేల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలుకు అవకాశం**

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి**

**- వీసీ ద్వారా కలెక్టర్లతో మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల సమీక్ష**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 16 :**

జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు తావు లేకుండా సాఫీగా సాగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. యాసంగి ధాన్యం సేకరణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ లతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ శు క్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల స్థితిగతుల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంత్రులకు వివరించారు. యాసంగిలో జిల్లాలో 4.91 లక్షల ఎకరాలలో వరి పంట సాగు చేయగా, సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని అన్నారు. దీనికి అనుగుణంగా ఈ సీజన్లో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుని, 700 పైచిలుకు కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 7.92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. మే చివరి వారం నాటికి లక్ష్యానికి మించి మరో 35 వేల నుండి 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. 700 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో 460 కేంద్రాలలో ధాన్యం సేకరణ నూటికి నూరు శాతం పూర్తయ్యిందని, ప్రస్తుతం 260 కేంద్రాల ద్వారా కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం విలువ రూ. 1839 కోట్లు కాగా, రూ. 1548 కోట్ల బిల్లు మొత్తాలను రైతుల ఖాతాలలో జమ చేశామని అన్నారు. 7.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన టాబ్



ఎంట్రీలు పూర్తయ్యాయని వివరించారు. జిల్లాలో గన్నీ బ్యాగుల కొరత లేదని, 2.13 కోట్ల గన్నీ బ్యాగులు వచ్చాయని తెలిపారు. ప్యాడీ క్లీనర్లు, టార్పలిన్లు, తూకం యంత్రాలు సరిపడా ఉన్నాయని, ధాన్యం తరలింపునకు సంబంధించి లారీల కొరత తలెత్తకుండా పకడ్బందీగా వ్యవహరిస్తున్నామని, అన్ని కేంద్రాలలో సరిపడా సంఖ్యలో హమాలీలు అందుబాటులో ఉండేలా, మిల్లుల వద్ద వెంటదివెంట ధాన్యం దిగుమతి చేసుకునేలా పక్కాగా పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి రాష్ట్రంలో యాసంగి సీజన్లో రికార్డు స్థాయిలో వరి ధాన్యం సాగు అయ్యిందని అన్నారు. ఈ నేపథ్యంలో ధాన్యం సేకరణను ఓ మహా యజ్ఞంలా భావిస్తూ, రైతుల నుండి ప్రభుత్వం పెద్ద ఎత్తున మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తోందని తెలిపారు. సన్నలకు బోనస్ సైతం చెల్లించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 60.14 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, 129.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 8329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలను సేకరించడం జరిగిందన్నారు. గడిచిన మూడు సంవత్సరాలలో పోలిస్తే ఈసారి దాదాపు రెట్టింపు స్థాయిలో ధాన్యం సేకరణ జరుపుతున్నామని తెలిపారు. 2022-23 యాసంగిలో 25 .35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరుగగా, 2023 -24 లో 32 .93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరిగాయన్నారు. ఈ ఏడాది యాసంగికి సంబంధించి ఇప్పటికే 49 .53



లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయ్యిందని వివరించారు. ఇంకనూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెస్తున్నందున కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ముఖ్యంగా లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. ధాన్యం నిల్వ చేసుకునేందుకు వీలుగా ఇంటర్మీడియట్ గిడ్డంగులను గుర్తించాలని సూచించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం నిల్వలు తడిసిపోకుండా వాతావరణ పరిస్థితుల గురించి క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ముందస్తుగానే రైతులకు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు తెలియజేస్తూ వారిని అప్రమత్తం చేయాలన్నారు. మరో రెండు వారాల పాటు ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగనున్న దృష్ట్యా, ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా సాఫీగా కొనుగోళ్లు పూర్తయ్యేలా అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. కాగా, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవాంతరాలు లేకుండా పర్యవేక్షణ జరపాలని, నాణ్యమైన బియ్యం పంపిణీ జరిగేలా చూడాలన్నారు. కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ మంజూరీలు తెలుపాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బోగస్ కార్డులు జారీ కాకుండా పకడ్బందీ పరిశీలన జరపాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరాస్వామి, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగూబాయి తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ స్ పార్టీ ఎమ్మెల్యే వివేక్కు కౌంటర్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) మే 16 :**

కాంగ్రెస్ ప్రభుత్వం పైన విమర్శలు చేసిన బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద పై కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశ కార్యక్రమంలో తీవ్రస్థాయిలో మండిపడ్డ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో గత ముఖ్యమంత్రి ఫామ్ హౌస్ లో పడుకుంటున్నట్లు తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పడుకోవడం లేదని ఎద్దేవా చేశారు.రోజులో 18 గంటల పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ మెప్పు పొందడానికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎవరు ఊరుకోరని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద ని హెచ్చరించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి 10 సంవత్సరాల కాల వ్యవధిలో తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర కోట్ల రూపాయల అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కేసిఆర్ కు



దక్కిందని ఈ విషయం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందకు కూడా తెలుసని వ్యాఖ్యానించారు.తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పలు ఆదేశాలు ఇచ్చిన సందర్భంగా వాటిని గుర్తు చేస్తూ వివేకానంద మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని వారు అన్నారు.న్యాయస్థానం అంటే తమకు గౌరవం ఉందని వారు ఇచ్చిన ఆదేశాలను తప్పక పాటిస్తామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇదే అత్యున్నత న్యాయస్థానం కాలేశ్వరం సంబంధించి భూములు విషయం తో పాటు ధర్నా చౌక్ ఎత్తివేయడంలో అలానే మరిన్ని విషయాల్లో కూడా వారి ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిందని వాటి మర్చిపోతే ఎలా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధించి కొందరు కావాలని కోర్టు మెట్లు ఎక్కి అభివృద్ధిని అడ్డుకునే దిశగా కృషి చేస్తున్నారని, ప్రజలందరూ వాటిని గమనిస్తున్నారని త్వరలోనే వారందరికీ కూడా తగిన బుద్ధి చెప్పే రోజు వస్తున్నది ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ఒక ఎమ్మెల్యేగా చదువుకున్న వ్యక్తిగా ఇలాంటి అసత్యపు ప్రచారాలు మానుకొని అభివృద్ధి పైన దృష్టి పెట్టాలని ఆయనకు హితోపలికారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి మరియు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలను ప్రారంభించిన పోలీసు కమిషనర్ సాయిచైతన్య

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే16 :**







నిజామాబాద్ నగరంలోని 6వ టౌన్ పోలీస్ స్టేషన్ లో సీసీ కెమెరాలను నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య ప్రారంభించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం సీపీ ప్రారంభించి పరిశీలించారు. నిజామాబాద్ నగరంలో అత్యంత సమస్యాత్మక పోలీస్ స్టేషన్ లలో ప్రధానమైన 6వ టౌన్ పరిధిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను నియంత్రించేందుకు అవకాశం కలిగిందని సీపీ అన్నారు. పోలీస్ స్టేషన్ ను పరిశీలించి స్థానిక పెద్దలతో సమస్యలపై చర్చించారు. అదే విధంగా ఫ్రెండ్లీ పోలీసులో భాగంగా నేరాల గురించి ప్రజలు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని, న్యాయం చేస్తామని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, నిజామాబాద్ సౌత్ రూరల్ సిఐ సురేష్ కుమార్, ఎస్సై వెంకట్రావు, స్థానికులు పాల్గొన్నారు.

# కెనాల్,డ్రెయినేజీలను ఎప్పటికప్పుడూ శుభ్రం చేయాలి

**- నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 16 :**

నిజామాబాద్ నగరంలోని పలు ప్రాంతాలలోని డివిజన్ డ్రెయినేజీలతో పాటు డీ-54 కెనాల్ ను ఎప్పటికప్పుడూ శుభ్రం చేయాలని పారిశుధ్య కార్మికులకు నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ సూచించారు. నగరంలోని పలు ప్రాంతాలను శుక్రవారం ఆయన సందర్శించారు. వచ్చే వర్షాకాలాన్ని దృష్టి లో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడూ పర్యవేక్షించాలని శానిటరీ ఇన్ స్పెక్టర్లను ఆదేశించారు. కమిషనర్ వెంట ఏఎంసీ జయకుమార్, ఇన్ చార్జి మున్సిపల్ ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

# నిషేధిత గంజాయి అక్రమంగా తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

**- 400గ్రాముల ఎండు గంజాయి సీజ్**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 16:**

నిజామాబాద్ నగరంలోని అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ సీహెచ్. విలాస్ తెలిపారు. గంజాయి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు నవీపేట్ లోని రైల్వే స్టేషన్, శివాజి చౌక్ వద్ద దాడి చేసి దర్యాపూర్ గ్రామానికి చెందిన పురుషోత్తం, ఖురేషీ చోటు మియా అనే ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి ఒక్కొక్కరి వద్ద నుంచి 400గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీంతో గంజాయిని సీజ్ చేసి నిందితులను తదుపరి చర్యల నిమిత్తం నిజామాబాద్ ఎస్ఎచ్ కు అప్పగించినట్లు తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ సింధు, సిబ్బంది చంద్ర మోమన్, నీలిరాజు, కిరణ్ కుమార్, నర్సయ్య చారీ, సాగర్ రావు, సలీం, భూమేశ్వర్, గోపి, కార్తిక్, దశ పాల్గొన్నారు.

# మునిసిపల్ అధికారులు నిర్లక్ష్యాన్ని విడాలి

**- సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్**


**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) మే 16 :**
కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్కిల్లో అనేక అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేకుండా పరిమితికి మించిన భవనాలను నిర్మిస్తున్నారని అదేవిధంగా వర్షాకాలంలో వర్షపునీరు రోడ్డుపై వరదల పారకుండా డ్రైయిన్ లను నిర్మించాలని సిపిఐ ఆధ్వర్యంలో రెండు నెలల క్రితం ఫిర్యాదు చేస్తే ఇప్పటివరకు దానిపైన మున్సిపల్ అధికారులు స్పందించలేదని, మున్సిపల్ అధికారుల తీరును నిరసిస్తూ నేడు సిపిఐ ఆధ్వర్యంలో గాజులరామారం సర్కిల్ ఎదురుగా ధర్నాను నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఐ కార్యకర్తలు మాట్లాడుతూ గాజులరామారం సర్కిల్లోని జగద్గిరిగుట్ట డివిజన్,గాజుల రామారారం డివిజన్లో అనేక సమస్యలు ఉన్నాయని అదేవిధంగా అనుమతులు లేకుండా ప్రభుత్వ పరిమితికి మించి భవనాలను కడుతున్నారని, రోడ్డును ఆక్రమిస్తూ భవనాలను కడుతున్నారని, జగద్గిరిగుట్టలో రోడ్డు వెడల్పు అయినప్పటికీ అక్కడ పార్కింగ్ కు ఉపయోగపడుతుంది కానీ వాహనదారులకు ఉపయోగపడట్లేదని రెండు నెలల క్రితం మున్సిపల్ కమిషనర్ సిపిఐ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు ఇస్తే దానిపై ఇప్పటివరకు ఒక్క అధికారి కూడా స్పందించలేదని, అదే అక్రమ నిర్మాణాలపై స్థానిక ప్రజాప్రతినిధులు లేక కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేస్తే అది అక్రమం కానప్పటికీ మున్సిపల్ అధికారులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన సంఘటనలు అనేకమని కానీ నేడు సిపిఐ ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేస్తే మాత్రం పట్టించుకోకపోవడం ఆ అక్రమ నిర్మాణాలను అధికారులే ప్రోత్సహించినట్లు అవుతుందని ఇప్పటి



టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి పైన అనేక పత్రికలు కథనాలు రాసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, దానిని అలుసుగా తీసుకొని నిర్మాణదారులు మరింతగా పరిమితికి మించి జి ప్లస్ ఫైవ్ లాంటి నిర్మాణాలు చేస్తున్నారని దీనివల్ల ప్రభుత్వానికి ప్రజలకు భవిష్యత్తులో నష్టమని వెంటనే మున్సిపల్ అధికారులు సిపిఐ ఇచ్చినటువంటి ఫిర్యాదులను పరిష్కరించాలని పరిష్కరించని పక్షంలో అధికారులు ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు మొదటగా డిప్యూటీ కమిషనర్ సిపిఐ వాళ్ళు ఫిర్యాదు చేయలేదని చెప్పడం వారు అబద్ధాలు ఆడడం సిపిఐ గా ఖండిస్తున్నామని, ప్రజా సమస్యల కోసం సిపిఐ ఉద్యమిస్తే సానుకూలంగా సామరస్యంగా సమస్యను పరిష్కరించాలి తప్పించి ఉద్యమిస్తున్న వారి పైన అనవసర మాటలు మాట్లాడవద్దని ఇప్పటికైనా సిపిఐ గా ఇచ్చినటువంటి ఫిర్యాదులను పరిష్కరించాలని లేకపోతే రానున్న రోజుల్లో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గారికి వ్యతిరేకంగా పోరాడాల్సి వస్తుందని హెచ్చరించారు.

సిపిఐ నాయకులు సుమారు రెండు గంటల పాటు ధర్నా నిర్వహిస్తే డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి గారు లోపల ఉండి కనీసం చర్చలకు పిలవకపోవడం, పోలీసులను పిలిపించుకొని పోలీసులు వచ్చాక బయటికి రావడం చూస్తుంటే డిప్యూటీ కమిషనర్కు


COMMUNIST PARTY OF INDIA (CPI)
QUTHBULLAPUR CONSTITUENCY COUNCIL
E. UMA MAHESH
Office of the Deputy Commissioner INWARD Gajularamaram Circle-26, GHMC

సమస్యల పరిష్కరించడం ఇష్టం లేనట్టు కనిపిస్తుందని, పోలీసులు అరెస్టులు కేసులు అనేవి సిపిఐ కార్యకర్తలకు కొత్త కాదని ఎప్పటికైనా సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవడానికి అధికారులు ప్రయత్నం చేయాలని కోరారు.

డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి వినతి పత్రం స్వీకరించి సమస్యల పైన కిందిస్థాయి అధికారులతో మాట్లాడి వారం రోజుల్లో సమాచారం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాస్,మండల నరసింహారెడ్డి కోశాధికారి సదానంద్ శాఖ కార్యదర్శిలు కే.వెంకటేష్,సహదేవరెడ్డి, యాదగిరి, సాయిలు, యూసుఫ్, రాజు,శ్రీనివాస్ చారి, ఇమామ్, సామిల్,ప్రభాకర్, భీమేష్, సంతోష్, రామ్ రెడ్డి, కృష్ణ, జంబూ కమలమ్మ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే16 :**
మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై 4వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను శుక్రవారం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి డిఆర్డీవో మధుసూదన్ రాజ్ ప్రిసైండింగ్ అధికారిగా వ్యవరించారు,2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31వరకు మండలంలోని 11 గ్రామాలలో చేపట్టిన వివిధ పనులపై నివేదికలను చదివి వినిపించారు,మండలంలో మొత్తం 2,62,03583 కోట్లు ఖర్చు చేయగా కూలీలకు వేతనాలుగా 25,588,115కోట్లు రూ,6,15,468 లక్షలు సామగ్రి చెల్లింపులు జరిగినట్లు అధికారులు తెలిపారు,ఈ పనులపై తనిఖీ నిర్వహించగా ఉపాధి హామీ సిబ్బంది




పని ప్రదేశంలో కూలీల మాస్టర్ ల పై సంబధిత అధికారులు రోల్ కాల్ చేయకపోవడం కొలతల్లో తేడాలు మాస్టర్ ల హాజరు గణన లెక్కింపులో తప్పిదాలు గ్రామాల వారీగా జయ్యారం32,972,చిన్న గూడూరు 19570,మంగోలి గూడెం14,195,మన్నెగూడెం4806, విస్సంపల్లి 8934,తుమ్మలచెరువు తండ2882,ఉగ్గంపల్లి39012,మచ్చ్య తండ,00,మేగ్యా




తండ9622,గుండంరాజుపల్లి 12,430 మొత్తంగా 1,49,780రూపాయలు రికవరికి ఆదేశించినట్లు అధికారులు తెలిపారు,ఈ కార్యక్రమంలో డివి సి సెక్షన్ ఆధాం, అబుడ్స్ మెన్ మోహన్ రెడ్డి,అడిట్ ఏస్ ఆర్ పి మహేశ్వర్, సివో రమేష్,ఎంపిడిఓ రామారావు, ఏపివో మాధవి,టెక్నికల్ అసిస్టెంట్ లు ,ఫీల్డ్ అసిస్టెంట్ లు, ఈజిఏస్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు

## ఐజేయు ఆధ్వర్యంలో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేత



**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 16 :**
అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటిస్థలంతోపాటు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, రాజీవ్ యువవికాస్ పథకంలో అవకాశం కల్పించాలని కోరుతూ మరిపెడలోని ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ..అంశంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన జర్నలిస్టులందరికీ సంక్షేమపథకాలు అందేలా చేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) కురవి మండలఅధ్యక్షులు గుంటి సురేష్, దాడుల నియంత్రణ కమిటీ జిల్లా కో-కన్వీనర్ బేతమల్ల సహదేవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పూర్ణచందర్ రావు, కురవి మండల ఉపాధ్యక్షులు గండమాల రోశయ్య, సీరోలు మండల ప్రధాన కార్యదర్శి మడ్డి వీరన్న, కోశాధికారి చల్ల వేణు,జర్నలిస్ట్ నాయకులు పొన్న బోయిన వెంకన్న, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా వుంటా

**- సీఎం రిలీఫ్ ఫండ్ నాలుగు లక్షల రూపాయల ఎల్ఓసి అందజేత**

**- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 16 :**
నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామం వాస్తవ్యులు మేదరి భూమేశ్వర్ కు వెన్నుపూస సమస్య తో అనారోగ్యానికి గురైనందున, అతని పరిస్థితి అతి తీవ్రంగా ఉండడంతో నిమ్స్ ఆస్పత్రిలో చేరడం జరిగింది.వారికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున వారి కుటుంబ సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ని కలిశారు. చికిత్స కోసం డబ్బులు లేనందున వారికి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్సకు



అవసరమయ్యే సీఎం రిలీఫ్ ఫండ్ నుండి డబ్బులు ఇప్పించడానికి నాలుగు లక్షల రూపాయల ఎల్ వో సి లేఖను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.బాధిత కుటుంబ సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళల బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.

## భారత్-అఫ్గాన్ చర్చలు.. ఈ అనూహ్య పరిణామం ఎందుకు?

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అఫ్గానిస్థాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రిగా ఉన్న ఆమిర్ఖాన్ ముత్తాఖీతో.. భారత విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఫోన్లో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడిని తాలిబన్లు ఖండించడాన్ని జైశంకర్ స్వాగతించారు. అయితే, తాలిబన్లతో సంబంధాలను వ్యతిరేకించే భారత్ అనూహ్యంగా వారితో ఎందుకు చర్చలు జరుపుతోందన్నది చర్చనీయాంశంగా మారింది.

**మహాభారతంలో మూలాలు**

ఇప్పటి దక్షిణ అఫ్గానిస్థాన్లోని కాందహార్ను అప్పట్లో గాంధార రాజ్యంగా పిలిచేవారు. ఆ ప్రాంతానికి చెందిన వాడే శకుని. పాండవ, కౌరవుల మధ్య కురుక్షేత్ర మహా సంగ్రామం జరగడానికి ప్రధాన కారకుడు అతడేనని ఇతిహాసాలు చెబుతున్నాయి. ఆ తర్వాత ఆ ప్రాంతాన్ని మౌర్యులు చాలా ఏళ్లపాటు పాలించారు. 1100 సంవత్సరం వరకు అఫ్గానిస్థాన్ అఖండ భారతంలో భాగంగానే ఉంది. ఆ తర్వాత 18వ శతాబ్దంలో బ్రిటన్, రష్యాల విస్తరణ కాంక్షతో ఆ ప్రాంతాలన్నీ విచ్ఛిన్నమయ్యాయి. బ్రిటిష్ ప్రభుత్వం 1893లో అఫ్గానిస్థాన్కు అవిభాజ్య భారత్కు మధ్య సరిహద్దు రేఖ గీసింది. అయితే అఫ్గాన్ దానిని గుర్తించలేదు. మూడో ఆంగ్లో-అఫ్గాన్ యుద్ధం తర్వాత 1919లో ఆ దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. 1973లో గణతంత్ర దేశంగా ఆవిర్భవించింది. అప్పటికే భారత్

## పోలీస్ కమిషనర్ సాయి చైతన్యను కలిసిన జైల్ సూపరింటెండెంట్




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 16:**
నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యను నిజామాబాద్ సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ చింతల దశరథం శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ చింతల దశరథం ను స్వాగతిస్తూ సీపీ సాయి చైతన్య అభినందించారు.

## కార్పొరేట్ విద్యా సంస్థ శ్రీ చైతన్య(సీబీఎస్ఈ) స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 16 :**
అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) నిజామాబాద్ జిల్లా సమితి అధ్వర్యంలో విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతి లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థ శ్రీ చైతన్య (సీబీఎస్ఈ) స్కూల్ పైనా చర్యలు తీసుకోవాలని శు



క్రవారం నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడీ నాగ జ్యోతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ నిజాంబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్ రోడ్డు లో గల నేషనల్ మార్ట్ వెనకాల కార్పొరేట్ శ్రీ చైతన్య (సీబీఎస్ఈ స్కూలు పేరుతో విద్యా శాఖ నుండి ఎటువంటి అనుమతి లేకున్నా అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేస్తున్నరని తెలిపారు. భవనం పూర్తి కాకముందే శ్రీ చైతన్య విద్యా సంస్థ పేరు మీద బ్రోచర్లు ప్రింట్ చేసి మరి విద్యార్థుల తల్లిదండ్రులు మోసం చేస్తూ అడ్మిషన్లు చేస్తున్నటువంటి శ్రీ చైతన్య విద్యాసంస్థల యజమాన్యం పైన చట్టపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా క్రిమినల్ కేసు నమోదు చేయాలయాలన్నారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి శ్రీ చైతన్య విద్యాసంస్థలు మోసపూరితమైన ప్రకటనలపై అడ్మిషన్లు నిర్వహిస్తున్న (పిఆర్ఓ) పైనా చర్యలు తీసుకోవాలన్నారు.. విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే మాత్రం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని అవసరమనుకుంటే?డీఈఓ కార్యాలయం ముట్టడి చేస్తామని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం గా విన్నవించడం ఏమిటంటే 2025-26 సంవత్సరానికి సంబంధించి శ్రీ చైతన్య నూతన బ్రాంచ్ కి విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతి లేనందున గమనించి మీ పిల్లలను ఆ విద్యాసంస్థల్లో అడ్మిషన్లు తీసుకొని మీ పిల్లలను ఆ విద్యాసంస్థల్లో అడ్మిషన్లు తీసుకొని మీ పిల్లల భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, నాయకులు నవీన్ కృష్ణ, రమేష్, కార్తీక్, రంజిత్ పాల్గొన్నారు. భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి,నాయకులు నవీన్ కృష్ణ,రమేష్,కార్తీక్, రంజిత్ పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ పరీక్షలు ప్రారంభం

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 16 :**
తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ (సి బి సి ఎస్) బి. ఏ./ బీ.కాం./ బి.ఎస్సి./ బి. బి. ఏ./ బి. సి. ఎ. రెండవ, నాలుగవ,ఆరవ సెమిస్టర్ రెగ్యులర్, ఒకటవ. మూడవ. ఐదవ సెమిస్టర్ బ్యాక్లాగ్ (2020 నుండి 2024 బ్యాచ్ లకు) పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి.
ఉదయం జరిగిన పరీక్షలకు 7189 మంది విద్యార్థులకు 6709 మంది విద్యార్థులు హాజరయ్యారుకాగా 460 మంది విద్యార్థులు గైరాజరయ్యారు.మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 829 మందివిద్యార్థులకు 724 మంది విద్యార్థులు హాజరయ్యారు కాగా 108 మంది విద్యార్థులు గైరాజాలయ్యారని అని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.


## మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా, జైలు తప్పదు



**- మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 05 రోజులు జైలు శిక్ష**

**జగిత్యాల (మన వెలుగు) మే 16 :**
జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ తమ సిబ్బందితో కలిసి న్యూ బస్టాండ్ చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో దేవాండ్ల శ్రీధర్ , తండ్రి: పుల్ల రావు (27)భీమవరం ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన వ్యక్తి 482 మిల్లి గ్రామ్స్,100 మిల్లి ఆల్కహాల్ స్థాయి ద్వారా పట్టుబడగా , అతని పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ కరుణాకర్ ముందు హాజరుపరుచగ అతనికి ఐదు రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది. ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ....మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుంది, కావున దీనిని తీవ్రంగా పరిగణిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని సూచించారు.

# హరిహరవీరమల్లు..జూన్ 12న విడుదల



పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న భారీ చిత్రం హరి హర వీరమల్లు. ఈ సినిమా విడుదల ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు ఎట్టకేలకు శుభవార్త అందింది. అన్ని అడ్డంకులను దాటుకొని జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతుంది. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాకు సంబంధించిన మొత్తం షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ఈ చిత్రం పాన్ఇండియా స్థాయిలో విడుదల అవుతుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పెద్దెత్తున విడుదల కానుంది. అమెజాన్ ప్రైమ్ దీని డిజిటల్ రైట్స్‌ను భారీ ధరకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ హరి హర వీరమల్లు సినిమా గత కొన్నేళ్లుగా ఆలస్యమవుతూ వచ్చింది. హీరో పవన్ కళ్యాణ్ రాజకీయాల కారణంగా ఈ సినిమా షూటింగ్ నిరవధికంగా ఆగిపోవడంతో ఆలశ్యం అయ్యింది. కానీ ఎట్టకేలకు పవన్ కళ్యాణ్ సినిమా షూటింగ్ లో పాల్గొని పూర్తి చేశారు. మే 6, 2025న సినిమా చిత్రీకరణ ముగిసినట్లు- నిర్మాతలు ప్రకటించారు. గతంలో ఈ సినిమా మార్చి 28, మే 9 తేదీలలో విడుదల అవుతుందని పలు వార్తలు వచ్చినా.. పలు కారణాల వల్ల వాయిదా పడింది.




# ఎన్టీఆర్ నెగెటివ్ షేడ్‌లో వార్-2


## 20న టీఈజర్ విడుదలకు సన్నాహాలు

బాలీవుడ్‌లో ఇదివరకు సంచలన విజయం అందుకున్న యాక్షన్ స్పై థ్రిల్లర్ 'వార్'కు సీక్వెల్‌గా రాబోతున్న చిత్రం 'వార్ 2'. 2019లో విడుదలైన మొదటి భాగంలో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ యాక్షన్ సీన్స్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు. ఇప్పుడు ఈ సీక్వెల్‌కి మరింత క్రేజీగా రూపొందించడానికి పాన్ ఇండియా స్టార్ ఎన్టీఆర్ రంగంలోకి దిగాడు. ఇది ఎన్టీఆర్‌కి బాలీవుడ్‌లో తొలి చిత్రం కావడంతోనే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని 'బ్రహ్మాస్త్ర' వంటి విజువల్ వండర్‌ని తెరపైకి తీసుకొచ్చిన అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్నారు. యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ చిత్రానికి సరికొత్త మేకింగ్  కథాంశం ఉండబోతున్నట్లు సమాచారం. ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్ర ఎలా ఉండబోతుందనేది అభిమానుల్లో పెద్ద క్యూరియాసిటీగా మారింది. కొన్ని లీకుల ప్రకారం, ఆయన నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారని, అయితే అది పూర్తిగా విలన్ కాదని.. గ్రే షేడ్స్ కలిగిన పవర్‌ఫుల్ క్యారెక్టర్ అని సమాచారం. కొత్త లుక్‌లో ఎన్టీఆర్ స్క్రీన్‌పై ఎలా కనిపిస్తాడన్నదే ఇప్పుడు ప్రధాన చర్చాంశం. ఇక ఈ సినిమాకు సంబంధించి టీజర్ విషయానికి వస్తే.. ఎన్టీఆర్ పుట్టినరోజు మే 20 సందర్భంగా చిత్ర యూనిట్ రిలీజ్ చేయాలనే ప్లాన్‌లో ఉంది.

# రామాయణంలో మండోదరిగా కాజల్ ?



టాలీవుడ్, బాలీవుడ్‌లో తనదైన ముద్ర వేసిన ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ పెళ్లి తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే చాలా రోజుల తర్వాత సత్యభామ అంటూ ఇటీ-వల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకుంది. అయితే ఈ భామ తాజాగా మరో బంఫరాఫర్ కొట్టినట్లు- తెలుస్తుంది. బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం రామాయణలో కాజల్ ఛాన్స్ కొట్టేసినట్లు- తెలుస్తుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమాలో కాజల్ రావణుడి భార్య మండోదరి పాత్రలో కనిపించనున్నారు. నితీష్ తివారి 'రామాయణ' ప్రాజెక్ట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి నటీనటుల ఎంపికపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి ఖరారయ్యారు. ఇప్పుడు మండోదరి పాత్ర కోసం కాజల్ అగర్వాల్‌ను ఎంపిక చేసినట్లు- వార్తలు వస్తున్నాయి. కాజల్ అగర్వాల్ తన కెరీర్‌లో వైవిధ్యమైన పాత్రలు పోషించారు. ఆమె నటనకు మంచి గుర్తింపు ఉంది. 'మగధీర', 'డార్లింగ్', 'బృందావనం' వంటి తెలుగు చిత్రాలతో పాటు-, 'సింగం', 'స్పెషల్ 26' వంటి హిందీ చిత్రాల్లోనూ ఆమె తన ప్రతిభను చాటు-కున్నారు. ఇప్పుడు 'రామాయణం' వంటి ప్రతిష్టాత్మక చిత్రంలో మండోదరి వంటి బలమైన పాత్రలో ఆమె ఎలా మెప్పిస్తారో చూడాలి. మండోదరి పాత్ర రామాయణంలో ఒక ముఖ్యమైన పాత్ర. రావణుడి పట్టపురాణిగా ఆమె రావణుడికి మంచి సలహాలు ఇస్తూ, ధర్మం వైపు నిలబడే ప్రయత్నం చేస్తుంది. తన భర్త తప్పులను ఎత్తిచూపుతూ, సీతను తిరిగి రాముడికి అప్పగించాలని సూచిస్తుంది. కాబట్టి, ఈ పాత్రకు కాజల్ వంటి అనుభవం ఉన్న నటి అయితే మరింత న్యాయం చేకూరుస్తుందని మేకర్స్ భావిస్తున్నట్లు- సమాచారం. అయితే, ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే, కాజల్ అగర్వాల్ కెరీర్‌లో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుంది అనడంలో సందేహం లేదు. నితీష్ తివారి 'రామాయణం' మూడు భాగాలుగా తెరకెక్కనున్నట్లు సమాచారం. ఈ చిత్రం భారతీయ సినిమా చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంటు-ందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. భారీ తారాగణం, అత్యున్నత సాంకేతికతతో ఈ చిత్రం రూపొందనుంది.



# మీరేంటో లోకానికి చూపించేది మీ ఎంపికలే!

'సూపర్‌మ్యాన్ ఒక మనిషి కాదు.. కేవలం పేరే. కానీ ఆ పేరు అడవిలో అగ్నిలా ప్రపంచమంతా వ్యాపించింది. దాన్ని నేను ఆర్పేస్తాన"ని సూపర్‌మ్యాన్‌కు సవాల్ విసురుతున్నాడు ప్రతినాయకుడు. మరి ఈ సవాల్‌కు 'సూపర్‌మ్యాన్' సమాధానమేంటో తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే. ప్రముఖ హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ గన్ దర్శకత్వంలో వస్తోన్న చిత్రమిది. డేవిడ్ కొరెన్స్‌వెట్ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకున్నారు దర్శకుడు. ఇందులో సూపర్‌మ్యాన్‌గా సరికొత్త సాహసాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు డేవిడ్. "మీ ఎంపికలు.. మీరు చేసే పనులు.. అన్నీ మీ చేతుల్లోనే ఉంటాయి. వాటి వల్లే మీరు ఎవరో ఈ లోకానికి తెలుస్తుంది" అంటూ సాగుతున్న ఈ ట్రైలర్ సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. డీసీ యూనివర్స్‌లో రాబోతున్న ఈ సినిమాలో రెచెల్ బ్రోస్‌నహన్, ఇసబెలా మెర్సెర్, ఆంటోని కారిగ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. జులై 11న రానుందీ చిత్రం.




# డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' కామిక్ బుక్ ఫైనల్ చాప్టర్ కాన్సెప్ట్ వీడియో విడుదల

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కాబోతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రమోషనల్ కార్యక్రమాలు ఉవ్వెత్తున కొనసాగుతున్నాయి. టీజర్‌లు, పాటలు సినిమాపై పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇప్పటికే యూఎస్‌లో విష్ణు మంచు స్టార్ట్ చేసిన కన్నప్ప ప్రమోషనల్ టూర్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక కన్నప్ప కథను అందరికీ తెలియాలనే ఉద్దేశంతో కామిక్ బుక్స్ రూపంలోకి విష్ణు మంచు తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే.

కామిక్ సిరీస్‌లోని మొదటి రెండు ఎపిసోడ్‌లకు అఖండ స్పందన లభించింది. ఇక ఇప్పుడు మూడో అధ్యాయాన్ని విడుదల చేశారు. ఈ చివరి ఎపిసోడ్ తిన్నడు భావోద్వేగ, ఆధ్యాత్మిక పరివర్తనను సూచిస్తుంది. అతను ఒకప్పుడు దైవత్వం ఆలోచనను తిరస్కరిస్తాడు.. కానీ చివరికి శివుని భక్తుడిగా మారుతాడు. కన్నప్పగా మారడానికి అతని అద్భుతమైన ప్రయాణాన్ని ఈ మూడో అధ్యాయం వివరిస్తుంది. భక్తి, ప్రేమ, త్యాగం, విధితో నిండిన ఈ కథ అందరినీ ఆకట్టుకుంటుంది.

ఏఐ ద్వారా క్రియేట్ చేసిన ఈ విజువల్స్, వీడియో అందరినీ అబ్బుర పరిచేలా ఉంది. ఇంతకు మించి అనేలా సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్ ఉంటాయని టీం చెబుతోంది. విజువల్ ఎఫెక్ట్స్‌లో జాప్యం వల్లే ఈ మూవీని జూన్ 27కి వ్యూహాత్మకంగా మార్చారు.

# మహేంద్రగిరి వారాహి సినిమా కోసం డబ్బింగ్ స్టార్ట్ చేసిన హీరో సుమంత్ !!!



రాజశ్యామల బ్యానర్‌పై సుమంత్ హీరోగా సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో మధు కాలిపు నిర్మాతగా తెరకెక్కుతున్న చిత్రం మహేంద్రగిరి వారాహి. మహేంద్రగిరిలో కొలువుదీరిన వారాహి అమ్మవారి ఆలయం చుట్టూ తిరిగే కథాంశాన్ని ఆధారంగా చేసుకుని దర్శకుడు సంతోష్ జాగర్లపూడి ఈ సినిమాను రూపొందిస్తున్నారు. సుమంత్ , మీనాక్షి గోసామి, బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, రాజీవ్ కనకాల, కమల్ కామరాజు, సత్యసాయి శ్రీనివాస్, వంశీ చాగంటి, మంజు భార్గవి తదితరులు నటిస్తున్న ఈ సినిమాకు అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు, ఈ సినిమాకు కథ మురళి.తాజాగా సుమంత్ తన పాత్రకు డబ్బింగ్ స్టార్ట్ చేశారు, తన కెరీర్ లో మహేంద్రగిరి వారాహి సినిమా ఒక మైలు రాయిగా నిలిచిపోయే సినిమా అవుతుందని, సుమంత్ పాత్ర అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే విధంగా ఉంటుందని దర్శకుడు సంతోష్ జాగర్లపూడి అన్నారు.

సోసియో ఫాంటసీ నేపథ్యంలో సూపర్ న్యాచురల్ కథతో వస్తోన్న మహేంద్ర గిరి వారాహి సినిమా కోసం ఒక విభిన్నమైన, సరికొత్త పాత్రను హీరో సుమంత్ కోసం దర్శకుడు సంతోష్ జాగర్లపూడి డిజైన్ చేశారని నిర్మాత మధు కాలిపు అన్నారు.

# అల్లు అర్జున్‌తో లవ్‌స్టోరీ.. మహేశ్‌బాబుతో మైథలాజికల్ నిహారిక



అల్లు అర్జున్‌తో ప్రేమకథా చిత్రాన్ని, మహేశ్‌బాబుతో మైథలాజికల్ మూవీని, ప్రభాస్‌తో కామెడీ ఫిల్మ్ నిర్మించాలనుందని నిహారిక చెప్పారు. ఒకవేళ దర్శకత్వం వహిస్తే.. తొలి సినిమా రామ్‌చరణ్‌తో ఉంటుందన్నారు. ఓ అవార్డుల వేడుకలో.. టాలీవుడ్ హీరోల్లో ఎవరెవరితో ఎలాంటి జానర్ సినిమాలు చేయాలనుకుంటున్నారు? అని యాంకర్ ప్రశ్నించగా నిహారిక స్పందించారు. ఎక్కువ మేకప్ వేసుకోవద్దని తనలోని యాంకర్‌కి, నిన్ను నువ్వు నమ్ముకో అని తనలోని నిర్మాతకు, మంచి స్క్రిప్టులు ఎంపిక చేసుకోమని తనలోని నటికి తానే సలహా ఇచ్చుకున్నారు.హోస్ట్‌గా, నటిగా తనని తాను నిరూపించుకున్న నిహారిక.. 'కమిటీ కుర్రోళ్లు' సినిమాతో నిర్మాతగా మారిన సంగతి తెలిసిందే. ఆ చిత్రానికిగానూ 'వర్సటైల్ ప్రొడ్యూసర్ ఆఫ్ ఇది ఇయర్' అవార్డు అందుకున్నారు. ఇటీవల జరిగిన ఆ కార్యక్రమానికి సంబంధించిన వీడియో ఇప్పుడు విడుదలైంది. 'మ్యాడ్' ఫేమ్ సంగీత్ శోభన్ హీరోగా ప్రస్తుతం ఓ సినిమా నిర్మిస్తున్నారు నిహారిక. మానస శర్మ దర్శకురాలు.